ఆన్‌లైన్ సేవలతో అంగన్‌వాడీల పరేషాన్!

- 2018 నుంచి మొబైల్ సేవలు అమలు
- సమయమంతా ఆన్‌లైన్ అప్‌డేషన్‌కే సరి
- అంగన్‌వాడీ కేంద్రాలపై దృష్టిపెట్టలేని స్థితి
- పెరిగిన ఒత్తిడితో అనారోగ్య సమస్యలు
- ఆన్‌లైన్ అవస్థలు తీర్చాలని సర్కార్‌కు వేడుకోలు

ప్రీ స్కూల్ అంగన్‌వాడి కేంద్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్ సేవల కారణంగా అంగన్‌వాడీలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉన్న సమయమంతా ఆన్‌లైన్ ఆప్‌డేషన్‌కే సరిపోతున్నది. దీంతో కేంద్రాలపై దృష్టి సారించలేకపోతున్నారు. తీవ్ర ఒత్తిళ్లు పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నారు. ఫలితంగా అంగన్‌వాడీ కేంద్రాల లక్ష్యం దెబ్బతింటున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఐసీడీఎస్ పథకాల కోసం వివరాలను ఎప్పటికప్పుడు మొబైల్ యాప్ ద్వారా అంగన్‌వాడీ టీచర్లు అప్‌డేట్ చేయాలి. ఈ మేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు వారికి ఇదే పని సరిపోతున్నది. దీంతో వారంతా మొబైళ్లు, యాప్ సర్వీసులతోనే సమయమంతా కేటాయించాల్సి వస్తున్నది. దీంతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించిన రోజు వారీ డేటా కూడా పంపాలి. రోజు అంగన్‌వాడీలకు ఎంత మంది పిల్లలు వచ్చారు? ఎంత మంతి గర్భిణులు, బాలింతలు వచ్చారు? ఎందరు భోజనం చేశారు? ఏ రోజు ఎలాంటి కూరలతో భోజనం పెట్టారు? వచ్చిన వారికి పాలు అందించారా? బాలామృతం, గుడ్డు సరఫరా వంటి పరిస్థితి ఏమిటి? వంటి సర్వం మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. పిల్లలతో, గర్భిణులు, బాలింతలతో ఫొటోలు దిగి వాటిని కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఒక పక్క ఈ విధంగా మొబైల్ సేవలు అందిస్తుంటే.. మరో పక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన రకరకాల సర్వేలలో కూడా అంగన్‌వాడీలు తప్పనిసరిగా పాల్గొనాల్సి వస్తున్నది. ఆ సర్వేలకు సంబంధించిన వివరాలు కూడా మొబైల్ యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నారు. 2018లో ప్రతి అంగన్‌వాడీ టీచర్‌కు మొబైల్ అందించారు. అవి అప్పటి అవసరాలకు సరిపోయాయి. ఇప్పుడు ఆ పాత మొబైళ్లు మొరాయిస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న సేవల నేపథ్యంలో పాత మొబైళ్లు సరిగా పని చేయడమే లేదు.

I WANT JUSTICE
మాకు న్యాయం జరగాలి

జగిత్యాల జిల్లా కోరుట్లలోని వేములవాడ రహదారిపై ధర్నా చేస్తున్న విద్యార్థినులు

రోడ్డెక్కిన అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థినులు

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

కోరుట్ల, ఫిబ్రవరి 26: జగిత్యాల జిల్లా కోరుట్లలోని అల్లమయ్య గుట్ట ప్రభుత్వ మహిళా అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని వేములవాడ రోడ్డు ప్రధాన రహదారిపై బైఠాయించారు. వసతి గృహంలో సౌకర్యాలు లేక రెండేండ్లుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 50 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలో రెండు వాష్‌రూమ్‌లు మాత్రమే ఉన్నాయని, వాటికి తలుపులు కూడా లేవని చెప్పారు. సరైన ఫ్యాకల్టీ లేరని, సెమిస్టర్ పరీక్ష పేపర్లు యూనివర్సిటీ నుంచి రావాల్సి ఉండగా, ఇక్కడే అధ్యాపకులు తయారు చేసి మార్కులను కరెక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. విద్యాబోధన సరిగా లేకపోవడంతో మార్కులు తక్కువగా వస్తున్నాయని, డిగ్రీ పూర్తయ్యాక ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా ఫలితంలేకుండా పోయిందని వాపోయారు. రెండు గంటల పాటు ధర్నా చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

సైకోట్రాఫిక్ కేసులో 7.98 కోట్ల ఆస్తులు జప్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): సైకోట్రోఫిక్ ఔషధాలను అక్రమంగా విదేశాలకు ఎగుమతి చేస్తున్న కేసులో ఈడీ రూ.7.98 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. బుధవారం జప్తు చేసిన ఆస్తుల్లో 22 స్థిరాస్తులు, 8 చరాస్తులు ఉన్నట్టు ఈడీ పేర్కొంది. అటాచ్ చేసిన స్థిరాస్తులు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉన్న ఆశిష్ జైన్, అతని కుటుంబసభ్యుల పేరు మీద ఉన్నాయని ఈడీ తెలిపింది. బ్యాంక్ బ్యాలెన్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.1.46 కోట్లు చరాస్తులు ఉన్నట్టు ఈడీ స్పష్టం చేసింది.

కుమ్రం భీం డీసీసీ అధ్యక్షుడిపై అట్రాసిటీ కేసు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 26 : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనట్టు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ ఆధ్వర్యంలో గతేడాది నవంబర్ 2న జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో నిర్వహించిన కులగణన అభిప్రాయ సేకరణలో డీసీసీ విశ్వప్రసాద్‌రావు, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేశాయి. పోలీసులు దర్యాప్తు చేపట్టి డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాలతోపాటు ఆయన అనుచరులు అనిల్‌గౌడ్, అసద్, రమేశ్, చరణ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు తెలిసింది. ఈ విషయమై సీఐ రవీందర్‌ను ఫోన్‌లో సంప్రదించగా లిఫ్ట్ చేయలేదు.

13 నుంచి సీయూఈటీ పీజీ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ) : సెంట్రల్ యూనివర్సిటీలు, జాతీయ విద్యాసంస్థల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే సీయూఈటీ-పీజీ ప్రవేశ పరీక్షలను మార్చి 13 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) వెల్లడించింది. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) పద్ధతిలో మొత్తం 43 షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది.

నేడు, రేపు జేఈఈ దరఖాస్తుల తప్పుల సవరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్స్-2 ఆన్‌లైన్ దరఖాస్తుల్లో తప్పులను సవరించుకునేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అవకాశం ఇచ్చింది. గురు, శుక్రవారాల్లో (ఈ నెల 27, 28న)తప్పులను సవరించుకోవచ్చని తెలిపింది.

ADVANCE BOOKING OPENS
రేపే విడుదల
AN ARIVAZHAGAN FILM
A THAMAN S MUSICAL
CO PRODUCED BY S.BANUPRIYA SIVA
PRODUCED BY 7G SIVA
TELUGU | TAMIL | KANNADA | HINDI
AP & TELANGANA RELEASE BY : N CINEMAS
సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరాములు - మూసాపేట్ | అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి | జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
సాయిపూజా ఎ/సి - సూరారం | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం | ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ | విజేత 70 ఎ/సి - బోరబండ | తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP


BLOCKBUSTER నేడే చూడండి
మజాకా
A THRINADHA RAO NAKKINA MASS ENTERTAINER
RAZESH DANDA
PRODUCED BY RAZESH DANDA & UMESH KR BANSAL
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ ఇంద్రనాగేంద్ర -కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.15,2.15,6.15,9.15
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.30,2.30,6.30,10.00
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.00 AM, 2.00 PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.45,2.30,5.20,8.10,10.55
లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.10,1.15,4.20,7.25,10.30
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.20,4.05,7.25,10.20
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.35,10.40
CCPL - మల్కాజ్‌గిరి 10.45,1.50,4.55,8.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.15,1.10,4.10,7.20,10.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.15,4.20,7.25,10.30
విజయలక్ష్మి - ఎల్బినగర్ 11.00AM,10.40PM

BLOCKBUSTER నేడే చూడండి
జాబిలమ్మ నీకు అంత కోపమా
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30
ASIAN SURESH ENTERTAINMENT LLP

THEATRES ARE FILLING WITH FULL ATTENDANCE
నేడే చూడండి
రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్
A LEON JAMES MUSICAL
WRITTEN & DIRECTED BY ASHWATH MARIMUTHU
MYTHRI THEATRES విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.40,2.55,6.50,10.20
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
MYTHRI THEATRES మెగా 70 - 11.20,2.30,6.30,9.40 | MYTHRI THEATRES జగదాంబ - 11.20,2.30,6.30,9.40 | దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
సాయిరాజా ఎ/సి - ముషీరాబాద్ | భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
MYTHRI THEATRES సాయిపూజ - సూరారం | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | విజేత 70 ఎ/సి - బోరబండ | సంపూర్ణ - వనస్థలిపురం
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 45వ రోజు
సంక్రాంతికి వస్తున్నాం
సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00


తండేల్
BLOCKBUSTER
3వ వారం
సిటీ సింగిల్ స్క్రీన్ థియేటర్ల టికెట్ ధర రూ. 150/-
సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | ఆరాధన ఎ/సి - తార్నాక
GEETHA FILM DISTRIBUTORS